శభాష్.. సూరజ్

- కేరళలోని అగస్త్య కూడం ట్రెక్కింగ్ పూర్తి..
- సాహస యాత్రికుడికి పలువురి అభినందనలు

సూరజ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

అగస్త్య కూడం ట్రెక్కింగ్ పూర్తి చేసిన మంచాల సూరజ్

చెన్నూర్ టౌన్, మార్చి 3 : చెన్నూర్ పట్టణానికి చెందిన మంచాల సూరజ్ కేరళలోని అగస్త్య కూడం 50 కిలోమీటర్ల లాంగ్ ట్రెక్కింగ్ విజయవంతంగా పూర్తి చేశాడు. అగస్త్య మహాముని నడయాడిన చెన్నూర్ నుంచి కేరళ రాష్ట్రం లోని తిరువనంతపురం జిల్లా కేంద్రం నుంచి 61కిలో మీటర్ల దూరంలో ఉన్న అగస్త్య కూడం శిఖరం 50 కిలోమీటర్ల ఎత్తు ఉంటుంది. సాహసమైన ట్రెక్కింగ్‌ను మంచిర్యాల జిల్లా చెన్నూర్‌కు చెందిన మంచాల రాజబాబు-పద్మజల పెద్ద కొడుకు సూరజ్ విజయవంతంగా పూర్తి చేశాడు. మంచాల సూరజ్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. 50 కిలోమీటర్ల ఎత్తున్న ఈ సాహస యాత్ర మూడు రోజులపాటు కొనసాగింది. ఈ ట్రెక్ కఠినమైందిగా పరిగణిస్తారు. కేరళలోని ఫారెస్ట్ పికెట్ స్టేషన్ నుంచి ప్రారంభమవుతుంది. ఈ శిఖరం ఎక్కేందుకు కేరళ ప్రభుత్వం అటవీశాఖ నుంచి అనుమతి తీసుకున్న తర్వాత అన్ని శారీరక ధారుడ్య పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం ట్రెక్కింగుకు అనుమతిస్తారు. ఈ ట్రెక్కింగ్ అత్యంత సవాలుతో కూడిన విషయం.. అసమాన భూ భాగమే కాకుండా ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. కేరళ ప్రభుత్వ టూరిజం శాఖ ఆహారం, వసతి కల్పించింది. ఈ అగస్త్య కూడం కేరళలోని ఎత్తయిన శిఖరాలలో ఒకటి. అరుదైన ఔషధ మూలికలకు ప్రసిద్ధి. ఈ సాహసయాత్ర ప్రతి సంవత్సరం జనవరి నుంచి ఏప్రిల్ నెలల మధ్యలోనే ఉంటుంది. అత్యంత సాహస యాత్ర చేసి ప్రతిభ కనబరిచిన మంచాల సూరజ్‌ను పలువురు అభినందించారు. ఈ శిఖరానికి అగస్త్య మహాముని పేరుపెట్టడంతో ప్రసిద్ధి చెందిన తీర్థయాత్ర కేంద్రం కూడా కావడం గమనార్హం. పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తో ఉంటేనే ఈ ట్రెక్కింగ్ సాధ్యమని పలువురు అభివర్ణిస్తున్నారు.

సూరజ్‌కు సన్మానం..

అగస్త్య కూడం శిఖరం ట్రెక్కింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన సూరజ్‌ను పలువురు అభినందించారు. చెన్నూర్ పట్టణంలో సోమవారం సాయి అన్నపూర్ణ ఆశ్రమం ఆవోప తరపున సన్మానించారు.

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

కన్నెపల్లి, మార్చి 3 : భీమిని మండలం మల్లీడి ఎక్స్‌రోడ్డు వద్ద సోమవారం ఉదయం నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం నకిలీ విత్తనాలు తరలిస్తున్నారనే సమాచారం మేరకు మల్లీడి క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఐ విజయ్‌కుమార్, అగ్రికల్చర్ అధికారులు, పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా పల్సర్ బైక్‌పై రెండుమూటలు పెట్టుకొని వస్తుండగా, వారిని ఆపగా, ఒకరు పారిపోయారు వారి మూటలను తనిఖీ చేయగా, నిషేధిత నకలీ పత్తి విత్తనాలు పట్టుబడ్డాయి. అదుపులోకి తీసుకున్న పురుషోత్తంను విచారించగా, గుంటూరుకు చెందిన సురేశ్‌తో కలిసి.. దహెగాం మండలం హత్తిని కి చెందిన రాజన్న ఇంటి వద్ద కొద్ది రోజుల క్రితం 3 క్వింటాళ్ల పత్తి విత్తనాలు దాచి ఉంచామని ఒప్పుకున్నారు. అందులోని 50 కిలోలను తమ భావ పోశం, అతడి స్నేహితుడు కృష్ణ.. వడాల గ్రామంలోని కొంత మందికి విక్రయించేందుకు హత్తిని నుంచి బైక్‌పై తీసుకెళ్తున్నట్లు అంగీకరించారు. దీంతో పోలీసులు హత్తిని గ్రామానికి వెళ్లి రాజన్న ఇంట్లో నిల్వ ఉంచిన 227 కిలోల నకిలీ పత్తి విత్తనాలను సీజ్ చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వాటి విలువ రూ.85 వేలు ఉంటుందని ఏసీపీ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ విజయ్‌కుమార్, సీఐ కుమారస్వామి, పోలీసులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి/తాండూర్, మార్చి 3 : హైదరాబాద్ యూసుఫ్‌గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో 1, 2వ తేదీల్లో జరిగిన ఓపెన్ స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. బహుమతులు సాధించారని టైక్వాండో ప్రెసిడెంట్ సిద్ధమల్ల చిరంజీవి, జనరల్ సెక్రటరీ బోగె రాజేశ్ తెలిపారు. బెల్లంపల్లిలోని లోటస్ స్కూల్‌కు చెందిన కే రోషన్‌సాయి, సీవోఈ రెసిడెన్షియల్ స్కూల్ (బాయ్స్) బెల్లంపల్లికి చెందిన దుర్గం ఓనాథ్ సిల్వర్ మెడల్, బాలికల సీనియర్ విభాగంలో సుబ్బారావుపల్లికి చెందిన ఎల్ శ్వేత గోల్డ్ మెడల్.., తాండూర్ విద్యా భారతి హైస్కూల్ నుంచి కే శివచరణ్ స్పారింగ్ విభాగంలో బ్రాంజ్ మెడల్, ఐ సాత్విక్ స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్.., వేమనపల్లి మండలానికి చెందిన ఐ శ్రావణి సిల్వర్ మెడల్ సాధించినట్లు వివరించారు. వీరిని టైక్వాండో స్టేట్ సెక్రటరీ ఏ ప్రవీణ్‌కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా సీవోఈ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ దూట శ్రీధర్, విద్యా భారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ సురభి శరత్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

కరాటే పోటీల్లో..

చెన్నూర్, మార్చి 3 : మంచిర్యాలలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో చెన్నూర్‌లోని శార్వాణి ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని కరస్పాండెంట్ మేడ శ్రావణ్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు రామగిరి స్నేహిత్, మేడ జయదీప్‌రెడ్డి బంగారు పతకాలు.., జాహ్నవి, సనాతని, సంజుక్త, శాన్విత, సుహాని వెండి పతకాలు సాధించారని పేర్కొన్నారు. వీరిని కరస్పాండెంట్, కరాటే మాస్టర్ రామగిరి స్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యవసాయ క్షేత్రపర్యటనలో విద్యార్థులు

మందమర్రి రూరల్, మార్చి 3 : వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగంగా మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు యాదాద్రి భువనగిరి జిల్లాలోని వన్దే కిసాన్ వ్యవసాయ క్షేత్రాన్ని శనివారం సందర్శించారు. పొలాల్లో నాట్లు వేయడం, దున్నడం, మట్టితో కుండలు తయారు చేసే విధానం, పండిన పంట కోయడం, ధాన్యాలు దంచే పరికరాల గురించి విద్యార్థులకు రైతులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సారా తస్నీం మాట్లాడుతూ.. తమ విద్యార్థులకు వ్యవసాయంపై పూర్తి అవగాహన కలిగిందని, రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేవీకేలో 8వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం

బెల్లంపల్లి, మార్చి 3 : బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం 8వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, జగిత్యాల జిల్లా పొలాస ఇన్‌చార్జి సహ వ్యవసాయ పరిశోధనా సంచాలకురాలు డా శ్రీలత హాజరయ్యారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని కృషి విజ్ఞాన కేంద్రం, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు గతేడాది చేపట్టిన పరిశోధన అంశాలపై వచ్చే వానాకాలం, యాసంగిలో చేపట్టబోయే పరిశోధనా అంశాలపై సమీక్ష నిర్వహించారు. వారికి తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ మరింత సమన్వయంతో ముందుకు సాగుతూ రైతులకు వ్యవసాయ సాంకేతికతను మరింత చేరువచేయాలని ఆకాంక్షించారు. ప్రాంతాలకు అనుకూలంగా అభివృద్ధి చేసిన పరిశోధనా ఫలాలు ప్రతి ఒక్క రైతుకూ చేరుకునేలా ప్రణాళికా బద్ధంగా సాంకేతిక కార్యక్రమాలు రూపొందించి వ్యవసాయ శాఖ సహకారంతో రైతులకు చేరవేయాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ, ప్రొఫెసర్, ఈఈఐ, డా రవీందర్ నాయక్, ప్రధాన శాస్త్రవేత్త (ఎంటమాలజీ)అండ్ హెడ్, ఏఆర్ఎస్ రాంప్రసాద్, సైంటిస్ట్ (ప్లాంట్ బ్రీడింగ్) డా శ్రీధర్ సిద్ధి, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల వ్యవసాయ అధికారులు కల్పన, పీ శ్రీనివాసరావు, నాబార్డ్ డీడీఎం వీరభద్రం, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్తలు, శాస్త్రీయ సలహా మండలి సభ్యులు రైతులు పాల్గొన్నారు.

ఏటీసీతో ఆధునిక సాంకేతిక శిక్షణ

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- భవన నిర్మాణ పనుల పరిశీలన

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ పనులను పరిశీలిస్తున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి రూరల్, మార్చి 3 : అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ద్వారా ఆధునిక సాంకేతికతో కూడిన శిక్షణ అందిస్తామని మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. సోమవారం మందమర్రిలోని పాల చెట్టు ఏరియా సమీపంలో ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో రూ.4.70 కోట్లతో చేపట్టిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) భవన నిర్మాణ పనులను మందమర్రి తహసీల్దార్ సతీశ్ కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మందమర్రిలో ఐటీఐకి అనుబంధంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ద్వారా విద్యార్థులకు ప్రత్యేక సాంకేతికతో కూడిన శిక్షణ అందుతుందన్నారు. ఇందు కోసం ప్రత్యేక శిక్షకులను నియమిస్తామని తెలిపారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఐటీఐ ప్రిన్సిపాల్ దేవానంద్, ఆర్ఐ గణపతి, సిబ్బంది ఉన్నారు.

నస్పూర్‌లో ఐటీఐలో..

నీసీసీ నస్పూర్, మార్చి 3: అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ఆధునిక సాంకేతిక విద్య అందించేందుకు ఐటీఐలను ఏర్పాటు చేయబోతున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. నస్పూర్‌లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఐటీఐ కళాశాల పనులను సోమవారం ఆయన పరిశీలించారు. నేటి పోటీ ప్రపంచంలో అభ్యర్థులకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో విద్యా ప్రమాణాలు అందించేందుకు సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాల ద్వారా అత్యాధునిక సాంకేతిక కోర్సులను అందిస్తామని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులతో శిక్షణ అందించి వారు ఉపాధి పొందేలా అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులున్నారు.

యాసంగి సాగుకు నీరందించాలి

- రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

వీసీలో పాల్గొన్న అధికారులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 3 : ప్రాజెక్టులు, చెరువుల కింద యాసంగి సాగు చేసే పంటలకు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుంచి సోమవారం రాష్ట్ర వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సాగునీటి శాఖ అధికారులు, వ్యవసాయ, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, వ్యవసాయ బోరుబావుల కింద సాగయ్యే యాసంగి సీజన్ పంటలకు సాగునీటిని అందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సీజన్‌లో ఎకరం కూడా ఎండిపోకూడదని, వచ్చే 15 రోజులు చాలా కీలకమైన సమయమని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నుంచి చెరువులు నింపాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని, సాగు నీటిని చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాలని, వృథా చేయకూడదని సూచించారు. తహసీల్దార్, నీటిపారుదల శాఖ ఎఈ, మండల వ్యవసాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రతీ గురుకులాన్ని సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న నూతన మెనూ అమలుపై తనిఖీ చేయాలని, విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం డేవిడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు, నీటిపారుదల శాఖ ఈఈలు ప్రభాకర్, గుణవంత్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, సాగునీటి శాఖ అధికారులు హాజరయ్యారు.

లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో

మంచిర్యాల అర్బన్, మార్చి 3 : లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని, పరీక్ష చేయించిన వారు, చేసిన వారు, ప్రోత్సహించిన వారు శిక్షార్హులు అవుతారని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీశ్ రాజ్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 52 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 5 ప్రభుత్వ ఆధీనంలో, 47 ప్రైవేట్ సెంటర్లు పని చేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు చేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలా చేసిన, చేయించి, ప్రోత్సహించిన వారికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.50వేల జరిమానా విధిస్తారని హెచ్చరించారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 94405 86982 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్ష నిరోధానికి సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వన్యప్రాణి దినోత్సవం

కౌటాల : సిర్పూర్(టీ)లో మానవహారం

కౌటాల, మార్చి 3 : ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం పురస్కరించుకొని సిర్పూర్(టీ) మండల కేంద్రంలో ఎఫ్ఆర్వో ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో జడ్పీ పాఠశాల విద్యార్థులు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ కార్యాలయం నుండిచి బస్టాండ్ వరకు ర్యాలీ తీసి, మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం ఎఫ్ఆర్వో మాట్లాడుతూ.. వన్యప్రాణులను కాపాడడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో శ్రీధర్ చారి, ఎఫ్ఎస్వోలు తిరుపతి, మోతీలాల్, మోహన్‌రావు, ప్రసాదరావు, ఉపాధ్యాయులు, బీట్ అధికారులున్నారు.

చింతలమానేపల్లి, మార్చి 3 : మండలంలోని రవీంద్రనగర్‌లో గల కర్జెల్లి రేంజ్ అటవీ శాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అటవీ శాఖ అధికారులు రవీంద్రనగర్ మార్కెట్ ఏరియాలో ర్యాలీ తీశారు. వన్యప్రాణుల రక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం బాబాపూర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఎఫ్‌బీవోలు ప్రభాకర్, నవ్య, సుధీర్, ధినేష్, ఇమ్రాన్, రూపాదేవి, సుక్రు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నైపుణ్య శిక్షణ

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 3 : డీఎస్సీ-2024లో ఎంపికైన ఉపాధ్యాయులకు 3 రోజులపాటు ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతీ అంశాన్ని తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు. విషయ నిపుణులు శంకర్, రమేశ్, వెంకటేశ్, చైతన్య, బాల కృష్ణ, ఝాన్సీరాణి, రంగయ్య, రాజేందర్, మహేందర్, గంగాధర్, గోవింద్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

దండేపల్లి, మార్చి 3 : హైదరాబాద్‌లో ఈ నెల 9న నిర్వహించనున్న అఖిల భారత పద్మశాలి మహాసభ 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం మహాసభలను విజయవంతం చేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలువేరు సదానందం కోరారు. దండేపల్లి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పెద్ద సంఖ్యలో పద్మశాలి సోదరులు హాజరై, జయప్రదం చేయాలన్నారు. సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు వడ్డెపల్లి దేవయ్య, అలిశెట్టి లక్ష్మణ్, వోడ్నాల శంకర్, సత్యం, జానయ్య, చింటూ, బుచ్చయ్య, శంకర్, రవీందర్ తదితరులున్నారు.

కాసిపేట, మార్చి 3 : కాసిపేట మండలం దేవాపూర్‌లో పద్మశాలీ సన్నాహక సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం, గ్రామ అధ్యక్షుడు గడ్డం పురుషోత్తం, రాజమొగిళి, శ్రీనివాస్, దాసు, ప్రభాకర్, వెంకటేశ్, సత్యనారాయణ, దానం వెంకట స్వామి, ఎనగంటి సత్యనారాయణ, వేముల మల్లేశ్ పాల్గొన్నారు.

వినికిడి లోపంపై అవగాహన

సిర్పూర్(యూ), మార్చి 3 : ప్రతి మనిషికి వినికిడి ఎంతో ముఖ్యమైనదని తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల లోపం కలుగకుండా చూసుకోవచ్చని ఆరోగ్య కార్యకర్త నీల కంఠం పేర్కొన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. చెవుల్లో హెర్‌ఫోన్లు పెట్టుకోవడం, నిరంతరం పాటలు వినడం, బ్యాండ్, డీజే సౌండ్ల వద్ద అధికంగా ఉండడం వల్ల కర్ణబేరిపై ప్రభావం పడుతుందన్నారు. వీలైనంత వరకు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విశ్వంరావ్, భగవంత్‌రావు, పోశన్న తదితరులున్నారు.

వాంకిడి, మార్చి 3 : వినికిడి దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ దవాఖానలో మండల వైద్యాధికారి ఉప్రే వినయ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, రియాజ్, సౌమ్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

5, 6, 7 తేదీల్లో మహిళలకు క్రీడలు

రెబ్బెన, మార్చి 3 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు వివిధ రకాల క్రీడలు నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోలేటిటౌన్‌షిప్‌లోని జీటీసీఓఏ క్లబ్‌లో 5వ తేదీన, మదారంటౌన్‌షిప్‌లోని కమ్యూనిటీ హాల్‌లో 6వ తేదీన, గోలేటిటౌన్‌షిప్‌లోని సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో 7వ తేదీ సాయంత్రం 4గంటలకు ఆట, పాట, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పేర్లు నమోదు చేసుకొవాలని సూచించారు. గోలేటిటౌన్‌షిప్‌లోని సీఈఆర్ క్లబ్‌లో మార్చి 8వ తేదీన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు.

బౌద్ధ ధమ్మ దీక్షా శ్రామినేర్ శిబిరం ప్రారంభం

వాంకిడి, మార్చి 3 : వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో సోమవారం బౌద్ధ ధమ్మ దీక్షా శ్రామినేర్ శిబిరం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా అల్ ఇండియా భిక్కు సంఘం ప్రధాన కార్యదర్శి నాగపూర్ బద్ధంతే భంతే ధమ్మా సారధి పాల్గొన్నారు. బుద్ధుడు చూపిన శాంతిమార్గం నేడు ప్రపంచమంతా ఆచరిస్తున్నారని పేరొకన్నారు. అనంతర భంతే రాహుల్ బుద్ధ వందన, పంచ శీలాన్ని, దశ శీలాలను, దహ పరమేత బుద్ధ పూజ నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. నాగపూర్ నుంచి వచ్చిన భంతె బృందానికి భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్, సిద్ధార్థ యువజన సంఘాలు, రామాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ప్రజలు స్వాగతం పలికారు. నాగపూర్‌కు చెందిన భంతే వివేక్, భంతే రాహుల్ బోధి, భంతే నిబ్బాన్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కార్, ఉపాధ్యక్షుడు, వినీష్ ఉప్రే, కోశాధికారి దుర్గం తిరుపతి, బౌద్ధ మహాసభ మండలాధ్యక్షుడు జయరాం ఉప్రే, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం సునీల్, కుమార్, ఉపాధ్యక్షుడు దుర్గం హంసరాజ్, బౌద్ధ సంఘం నాయకులు విలాస్, రాజేంద్రప్రసాద్, అరుణ్, రోషన్, విజయ్, వికల్, బలవంత్, నాగ్‌సేన్, ఇంద్రజిత్, మనోజ్, శివాజీ, జైపాల్, చంద్రామని, శ్యామ్ రావ్ దొండుజి, బాలు, దుర్గం ప్రశాంత్, జాడే ప్రశాంత్, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

మందమర్రి, మార్చి 3 : మంచిర్యాలలో ఫిబ్రవరి 28న రైలు కిందపడి మృతి చెందిన మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన నస్పూరి మృతిపై తమకు అనుమానాలున్నాయని, కారకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రజక వృత్తిదారుల సంక్షేమ సంఘం నాయకులు పట్టణ ఎస్ఐ రాజశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. వినయ్‌కు అక్రమ సంబంధాలున్నాయనే ఆరోపణలు చేస్తూ అదే ఏరియాకు చెందిన శ్రీనివాస్, కనకయ్య, తిరుపతి, రాజిరెడ్డి, సురేందర్, నరేందర్ పంచాయతీ పేరుతో వినయ్‌ను ఇంటి నుంచి బయటకు పిలిపించి, అతనిపై రెండుసార్లు దాడి చేశారని ఆరోపించారు. తీవ్ర మనస్థాపం చెందిన వినయ్, ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. దీనిపై తగు విచారణ జరిపి, కారకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే వందలాది మంది రజక కులస్తులతో కలిసి కారకు ఇండ్లను మట్టడిస్తామని స్పష్టం చేశారు. రజక సంఘం నాయకులు పాయిరాల రాములు, ముస్కె చందర్, హనుమంతు, గంగరాజుల రాములు, గుడికందుల రమేశ్, ముక్కెర కుమార్, బండి పాపయ్య, బండి శ్రీనివాస్, నాంపల్లి మల్లయ్య, జంగపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

కోటపల్లి, మార్చి 3 : పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలను జిల్లాలోనే నంబర్ వన్ స్థానంలో ఉంచాలని కోటపల్లి కేజీబీవీ ప్రత్యేకాధికారి హరిత పేర్కొన్నారు. కోటపల్లి కేజీబీవీలో నిర్వహించిన పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రారంభి మాట్లాడారు. విద్యార్థి దశలో తొలిమెట్టు పదోతరగతి అని, ఉత్తమ ఫలితాలు సాధించి మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగితే సత్ఫలితాలు సాధించవచ్చునని పేర్కొన్నారు. కోటపల్లి కేజీబీవీలో చదువుకొని అనేక మంది విద్యార్థులు మంచి కొలువులు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 3 : పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషిచేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారి ర మాదేవి అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రెండ్రోజులు శిక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఒత్తిడి, భయానికి గురికాకుండా చూడాలని కోరారు. పదోతరగతిలో 36 ఆశ్రమ పాఠశాలల నుంచి1255 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఏటీడీవో చిరంజీవి, కృష్ణారావు, రవీందర్, భారత్, ఖలీల్, నారాయణమూర్తి, జాగేష్, అరుణ దేవి, జంగు, సాయిబాబా, రవీందర్ తదితరులున్నారు.

బొగ్గు రవాణాలో నిబంధనలు పాటించాలి

మందమర్రి, మార్చి 3 : మందమర్రి ఏరియాలోని వివిధ గనుల నుంచి బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్(లారీ) డ్రైవర్లు, క్లీనర్లు నిబంధనలు పాటించాలని పట్టణ ఏఎస్ఐ నూనె శ్రీనివాస్ సూచించారు. స్థానిక కేకేపోసీ సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద